

# శరణాగతి, ఆత్మవిచారణ ఒక్కటే!

# ఓం శ్రీ రమణాయ



**కీ॥శే॥ శ్రీ దాట్ల సత్యనారాయణ రాజు గారు**

జననం : 07-9-1945

మరణం : 31-5-2003

జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు
ఈ గ్రంథమును ముద్రించి జ్ఞానదానముచేసినారు.

హౌసింగ్ బోర్డు కాలనీ,
హెచ్.ఐ.జి. - 66, భీమవరం -3

# దీపోత్సవం

## శ్రీ నాన్నగారు ఆశ్రమం ప్రసాదం

### తిరువన్నామలై

### 20-11-02

ఉపదేశ శారము

అక్షరమణ మాల

శరణాగతి - ఆత్మవిచారమూ ఒక్కటే

Printed at

**SHRIRAM GRAPHICS**

Bank Street

PALAKOL - 534 260

☎ 08814-22438, 21260

# ఉపదేశశారము

1 కర్తు రాజ్ఞయా ప్రాప్యతే ఫలం।
కర్మకిం పరం? కర్మత జ్జడం॥

2 కృతి మహోదధౌ పతన కారణం।
ఫల మశాశ్వతం గతినిరోధకం॥

3 ఈశ్వరార్పితం నేచ్ఛయాకృతం।
చిత్త శోధకం ముక్తి సాధకం॥

4 కాయవాఙ్మనః కార్యముత్తమం।
పూజనం జపశ్చింతనం క్రమాత్॥

5 జగత ఈశధీయుక్త సేవనం।
అష్టమూర్తి భృద్దేవ పూజనం॥

6 ఉత్తమస్తవా దుచ్ఛమందతః।
చిత్తజం జపధ్యానముత్తమం॥

7 ఆజ్యధారయా స్రోతసాసమం।
సరళ చితనం విరళతః పరం॥

8 భేదభావనాత్ సోహమిత్యసౌ।
భావనా భిదా పావనీమతా॥

9 భావశూన్య సద్భావసుస్థితిః।
భావనాబలాద్భక్తి రుత్తమా॥

10 హృత్‌స్థలేమనః స్వస్థతా క్రియా।
భక్తియోగబోధాశ్చ నిశ్చితం॥

11 వాయు రోధనాల్లీయతే మనః।
జాలపక్షివద్రోధసాధనం॥

12 చిత్తవాయవశ్చి త్క్రియాయుతాః।
శాఖయోర్ద్వయీ శక్తి మూలకా॥

13 లయవినాశనే ఉభయరోధనే।
లయగతం పునఃర్భవతి నోమృతం॥

14 ప్రాణబంధనా ల్లీనమానసం।
ఏకచింతనా న్నా శమేత్యదః॥

15 నష్టమానసోత్కృష్టయోగినః।
కృత్యమస్తికిం స్వస్థితిం యతః?॥

16 దృశ్యవారితం చిత్త మాత్మనః।
చిత్త్వదర్శనం తత్త్వదర్శనం॥

17 మానసంతుకిం? మార్గణేకృతే।
నైవమానసం మార్గ ఆర్జవాత్॥

18 వృత్తయస్త్వహం వృత్తిమాశ్రితాః।
వృత్తియో మనో, విద్ధ్యహం మనః॥

19 అహమయంకుతో భవతి చిన్వతః।
అయిపతత్యహం నిజ విచారణం॥

20 అహమినాశభా జ్యహ మహంతయా।
స్ఫురతి హృత్స్వయం పరమ పూర్ణసత్॥

21 ఇద మహంపదాభిఖ్య, మన్వహం।
అహమిలీనకే ప్యలయసత్తయా॥

22 విగ్రహేంద్రియ ప్రాణధీతమః
నాహ, మేకసత్, తజ్జడం హ్యసత్॥

23 సత్త్వభాసికా చిత్క్వవేతరా।
సత్తయా హిచిత్, చిత్తయా హ్యహం॥

24 ఈశజీవయో ర్వేషదీ భిదా।
సత్స్వభావతో వస్తుకేవలం॥

25 వేషహానత స్వాత్మ దర్శనం।
ఈశదర్శనం స్వాత్మరూపతః॥

26 ఆత్మసంస్థితిః స్వాత్మ దర్శనం।
ఆత్మనిర్ద్వయా దాత్మనిష్ఠతా॥

27 జ్ఞాన వర్జితా జ్ఞానహీనచిత్।
జ్ఞాన; మస్తికిం జ్ఞాతు మంతరం॥

28 కిం స్వరూప మిత్యాత్మదర్శనే।
అవ్యయా భవా పూర్ణచిత్సుఖం॥

29 బంధముక్త్యతీతం పరం సుఖం।
విందతీహజీవస్తు దైవికః॥

30 అహమ పేతకం నిజవిభానకం।
మహదిదం తపో, రమణ వాగియం॥

శ్రీ రమణార్పణమస్తు

# శ్రీ

## అరుణాచల అక్షరమణమాల

ద్విపద ॥ సాక్షాదరుణ గిరీశ్వర వరార్హమగు।
అక్షరమణమాల నమరించుటకును ॥
కరుణాకరుండగు గణపతియొసగి।
కరమభయ కరము కాపాడుగాక॥

పల్లవి ॥ అరుణాచలశివ - అరుణాచలశివ
అరుణాచలశివ - అరుణాచలా॥
అరుణాచలశివ - అరుణాచలశివ
అరుణాచలశివ - అరుణాచలా॥

1 అరుణాచలమనుచు స్మరియించు వారల
అహము నిర్మూలింతు వరుణాచలా అ.

2 *అళగు (అంద)సుందరములవలె చేరి నేను నీ
వుందమభిన్నమై యరుణాచలా అ.

3 లోదూరి లాగి నీ లో గుహను చెరగా
నమరించి తేమొకో యరుణాచలా అ.

4 ఎవరికిగా నన్ను ఏలితి, విడిచిన
అఖిలము నిందించు నరుణాచలా అ.

5 ఈ నింద తప్పె, నిన్నేటికి తలపించి
తిక విడువారెవ రరుణాచలా అ.

6 కనిన జననికన్న ఘనదయాదాయకా
ఇదియా యనుగ్రహ మరుణాచలా అ.

7 నిన్నేమార్చి యరుగనీక యుల్లము పైని
ఉలుదిగా నుండుమా యరుణాచలా అ.

8 ఊరూరు తిరుగక ఉల్లము నినుగని
యణగ నీద్యుతి జూపు మరుణాచలా అ.

9 నను చెఱిపి యిపుడు ననుకలువక విడు
టిది మగతనమొక్కో యరుణాచలా అ.

10 ఏటి కీ నిదుర నన్నితరులు లాగగ
యిదినీకు న్యాయమా అరుణాచలా అ.

11 పంచేంద్రియ ఖిలులు మదిలోన దూరుచో
మదిని నీ వుండవో అరుణాచలా అ.

12 ఒకడవౌ నిను మాయ మొనరించి వచ్చువా
రెవ రిదినీజాల మరుణాచలా అ.

13 ఓంకార వాక్యార్థ ఉత్తమసమహీన
నిన్నెవ రెరుగు వా రరుణాచలా అ.

14 *అవ్వ బోలె యొసగి నాకు నీకరుణ న
నన్నేలుట నీభార మరుణాచలా అ.

15 కన్నుకు కన్నయి కన్నులేక కను ని
గనువా రెవరు గను మరుణాచలా అ.

16 కాంతమినుమునువలె గవిసి న ˜ విడువక
కలసి నాతోనుండు మరుణాచలా అ.

17 గిరి రూప మైనట్టి కరుణాసముద్రమా
కృపచేసి నన్నేలు మరుణాచలా అ.

18 క్రింద మీదెటను చెన్నొందు కిరణమణి
నా క్రిందుగతిమాపు మరుణాచలా అ.

19 కుట్త్రయంతయు గోసి గుణముగా పాలించు
గురురూప మైవెలు గరుణాచలా అ.

20 కూచి వాల్గన్నుల కోతబడక కృప
చేసి న ˜ చేరి కా వరుణాచలా అ.

21 వంచకా వేడియున్ కొంచెము ˜ కరుగవే
అభయమం చేలుమా అరుణాచలా అ.

22 అడుగ కిచ్చెడు నీదు అకళంక మగు కీర్తి
హానిసేయకబ్రోవు మరుణాచలా అ.

23 హస్తామలక నీదు సద్రసమునసుఖో
న్మాద మొందగ యేలుమరుణాచలా అ.

24 వలనుంచి భక్తుల పరిమార్చి నిను గట్టు
కొని యెటు జీవింతు నరుణాచలా అ.

25 కోపరహితగుణ గురిగాగ ననుగొను
కొఱ యేమి చేసితి నరుణాచలా అ.

26 గౌతమ పూజిత కరుణా ఘన నగమా
కడగంటయేలుమా అరుణాచలా అ.

27 సకలము కబళించు కరకాంతియిన మనో
జలజ మలర్పుమా అరుణాచలా అ.

28 తిండిని నిన్జేరితిని తిన నా నేను
శాంతమై పోవుదు నరుణాచలా అ.

29 మది చల్లబడ భద్రకరముంచి యమృతనోర్
తెరు మనుగ్రహచంద్ర మరుణాచలా అ.

30 వన్నెను చెఱపి నిర్వాణమొనర్చి కృ
పావన్నె నిడి బ్రోవు మరుణాచలా అ.

31 సుఖసముద్రము పొంగ వాఙ్మనములడంగ
యూరక నమరుమం దరుణాచలా అ.

32 వంచితు వేల న ్ శోధింప కిక నీదు
జ్యోతిరూపము జూపు మరుణాచలా అ.

33 పదవిద్యగరపి ఈ భూమి మైకము వీడి
రూపగు విద్య జూ పరుణాచలా అ.

34 చేరకున్నను మేను నీరుగ కరిగి క
న్నీ టేరయి నశింతు నరుణాచలా అ.

35 ఛీ యని ద్రోసిన చేయు కర్మ తపన
గాకేది మనుమార్గ మరుణాచలా అ.

36 చెప్పక చెపి నీవు మౌనత నుండని
యూరక నుందువే యరుణాచలా అ.

37 సోమరియైతిని మిన్నని సుఖనిద్ర
కన్న వేఱెది గతి యరుణాచలా అ.

38 శార్యము జూపితి శమియించె నని మాయ
చలియింప కున్నావు అరుణాచలా అ.

39 కుక్కకు న్నీచమే నే నేరుగుతుగొని
వెదకి నిన్నేరుదు నరుణాచలా అ.

40 జ్ఞానము లేక నీ యాశదైన్యముబాప
జ్ఞానము దెల్పి బ్రో వరుణాచలా అ.

41 తేటివలెను నీవు వికసింప లేదని
యెదుట నిలుతువేల యరుణాచలా అ.

42 తత్వమెరుగజాల నంతను నిలుతువే
యిదియేమి తత్వమో యరుణాచలా అ.

43 తానేను తానను తత్వమిద్దానిని
తానుగా జూపింతు వరుణాచలా అ.

44 త్రిప్పియహంతను యెప్పుడు లోదృష్టి
గన తెలియుననుదే యరుణాచలా అ.

45 తీరముండని యెద వెదకియుతన్ను నే
తిరిగి బొందితి బ్రోవు మరుణాచలా అ.

46 సత్యజ్ఞానములేని యీ జన్మ ఫలమేమి
యొప్పగ రావేల యరుణాచలా అ.

47 శుద్ధవాజ్మనయుతులం దోచు నీనిజా
హంత గల్పి నను బ్రో వరుణాచలా అ.

48 దైవమనుచు నిన్ను దరిజేరగా నన్ను
పూర్ణనాశ మొనర్చి తరుణాచలా అ.

49 వెదుకక గనిన సచ్ఛ్రీయనుగ్రహనిథీ
మదితెగుల్ తీర్చి బ్రో వరుణాచలా అ.

50 ధైర్యము పరుగిడు నీనిజాహ మరయ
నే నాశమైతి బ్రో వరుణాచలా అ.

51 తాకి కృపాకరము నను కలియకున్న
నిజము నశింతు బ్రో వరుణాచలా అ.

52 దోషరహితనీవు నాతో నైక్యమయి ని
త్యానంద మయ మొనర్వరుణాచలా అ.

53 నగకు యెడముకాదు నిన్నెదికిన నన్ను
గనుకృపానగ వేసి యరుణాచలా అ.

54 నానలేదె వెదుక నేనయి నీ వొంటి
స్థాణువై నిలిచితి వరుణాచలా అ.

55 నీ జ్వాల గాల్చిన ్ నిఱుసేసెడు మున్నె
నీ కృప వర్షింపు మరుణాచలా అ.

56 నీవునే నణుగ నిత్యానంద మయముగ
నిలుచుస్థితి కరుణిం పరుణాచలా అ.

57 అణురూపు నిన్ను నే మిన్నురూపుం జేర
భావోర్మ్ము లెపుడాగు నరుణాచలా అ.

58 సూత్రజ్ఞానములేని పామరు నామాయా
జ్ఞానము గోసి కా వరుణాచలా అ.

59 మక్కి మక్కి కరిగి నే నిన్ను శరణంద
నగున్నడవై నిల్చి తరుణాచలా అ.

60 నేస్తముండని నాకు నీయాస చూపినన్
మోసగింపక బ్రోవు మరుణాచలా అ.

61 నవిసి చెడు ఫలము నందేమి ఫలమేరి
పక్వత లోగొను మరుణాచలా అ.

62 నొవ్వగింపక నిన్ను నొసగి నన్ గొనలేదె
యంతకుడవు నాకు నరుణాచలా అ.

63 చూచి చింతించి మేనుందాకి పక్వము
చేసి నీవేలి బ్రో వరుణాచలా అ.

64 మాయా విషయముపట్టి తలకెక్కి చెడుమున్నె
కరుణప ట్టొసగి బ్రో వరుణాచలా అ.

65 గను కృపన్ మాయాంతముగ కృప గనవేని
గను నీ కెవరు చెప్ప టరుణాచలా అ.

66 పిచ్చి వీడ నిను బోల్ పిచ్చిజేసితె దయన్
పిచ్చిని మాన్పు మం దరుణాచలా అ.

67 నిర్భీతి నినుజేరు నిర్భీతు ననుజేర
భీతి నీకేలకో యరుణాచలా అ.

68 అల్పజ్ఞాన మదేది సుజ్ఞాన మేదయా
ఐక్యమంద కరుణింపరుణాచలా అ.

69 పూ(భూ) గంధమగు మది పూర్ణగంధముగొన
పూర్ణగంధ మొసగు మరుణాచలా అ.

70 పేరు దలపగనే పట్టిలాగితివి నీ
మహిమ కనుదురెవ రరుణాచలా అ.

71 పోగ భూతము పోని భూతమై పట్టినన్
భూతగ్రస్తునిజేసి తరుణాచలా అ.

72 మృదులతన్ నేప్రాపు లేక వాడగనీక
పట్టుకొమ్మయి కావు మరుణాచలా అ.

73 పొడిచే మయికపర్చి నాబోధ హరియించి
నీబోధ గనుపించి తరుణాచలా అ.

74 పోకరాకలులేని సమరంగదివి జూపు
మా కృపా పోరాట మరుణాచలా అ.

75 భౌతికమౌ మేని పట్టార్చి యెపుడు నీ
మహిమగన కరుణిం పరుణాచలా అ.

76 మలమందు నీవియ్య మలగుటయో కృపా
మలమందువై వెలు గరుణాచలా అ.

77 మానముగొని చేరు వారి మానము బాపి
నిరభిమానత వెలు గరుణాచలా అ.

78 మించగా వేడెడు కించిజ్ఞుడను నను
వంచింకను బ్రోవు మరుణాచలా అ.

79 నావికుడుండక పెనుగాలి నలయు నా
వనుగాక కాచిబ్రో వరుణాచలా అ.

80 ముడిమూలముల్ గాన మునుకొంటివి సరిగ
ముగియ భారము లేదో యరుణాచలా అ.

81 ముక్కిడి మునుజూపు మకురయుగాక నన్
హెచ్చించి కౌగిలిం పరుణాచలా అ.

82 సత్యాహమున మనో మృదుపుష్పశయ్యపై
మేన్గలయ కరుణిం పరుణాచలా అ.

83 మీదు మీదుగ మ్రొక్కు భక్తుల జేరినీ
వందితే మేలిమి యరుణాచలా అ.

84 మైమైదణచి కృపాంజనమున నీసత్య
వశ మొనరించితి వరుణాచలా అ.

85 మొగ్గ (బోడి) పటిపి నను బట్టబయిట నీవు
నట్టాడు టేలకో యరుణాచలా అ.

86 మోహముదప్పి నీ మోహ మొనర్చి నా
మోహము తీరదా యరుణాచలా అ.

87 మౌని యై రాయిగా నలరక నున్నచో
మౌన మిది యగునో యరుణాచలా అ.

88 ఎవరు నా నోటిలో మన్నును గొట్టి నా
బ్రతుకు హరించిన దరుణాచలా అ.

89 ఎవరు గనక నాదు మదిని మైకపరచి
కొల్లగొనిన దెవ రరుణాచలా అ.

90 రమణుడనుచు నంటి రోషము గొనక నన్
రమింప జేయర మ్మరుణాచలా అ.

91 రేయింబవలు లేని బట్టబయటి యింట
రమింపగారమ్ము అరుణాచలా అ.

92 లక్ష్యముంచి యనుగ్రహాస్త్రము వైచి నన్
కబళించి తుసురుతో నరుణాచలా అ.

93 లాభమీ విహపర లాభహీనునిజేరి
లాభ మే మందితి వరుణాచలా అ.

94 రమ్మని యనలేదె వచ్చి నా వంతివ్వ
వెఱుకు నీ తలవిధి యరుణాచలా అ.

95 రమ్మని లోదూరి నీ జీవ మిడనాడె
నా జీవమును బాసి తరుణాచలా అ.

96 విడచిన కష్టమౌ విడక నిన్నుసురును
విడువ యనుగ్రహిం పరుణాచలా అ.

97 ఇల్లువిడువ లాగి లోనింటి లోజొచ్చి
యొగి నీదు యిలు జూపి తరుణాచలా అ.

98 వెలిపుచ్చితి న్నీదుసేత కినియక నీ
కృప వెలిబుచ్చి కా వరుణాచలా అ.

99 వేదాంతమున వేరులేక వెలింగెడు
వేద పదమ బ్రోవు మరుణాచలా అ.

100 నింద నాశీశ్శుగా గొని దయాపాత్రుగ
జేసి విడక కావు మరుణాచలా అ.

101 నిట హిమముగ ప్రేమాకారు నీలోలనన్
ప్రేమగ కరగి బ్రో వరుణాచలా అ.

102 అరుణాద్రియననే కృపావలబడితి త
ప్పనే నీ కృపావలయరుణాచలా అ.

103 చింతింప కృపపడ సాలీడువలె గట్టి
చెరపెట్టి భక్షించి తరుణాచలా అ.

104 ప్రేమతో నీనామ మాలించు భక్తభ
క్తుల భక్తుగా బ్రోవు మరుణాచలా అ.

105 నను బోలు దీనుల నింపొందకాచుచు
చిరజీవివై బ్రోవు మరుణాచలా అ.

106 ఎముకలరుగు దాసు మృదువాక్కు వినుచెవిన్
గొనుమ నా యల్పోక్తు లరుణాచలా అ.

107 క్షమగల గిరి యల్పవాక్కు సద్వాక్కుగ
గొని కావు మరి యిష్ట మరుణాచలా అ.

108 మాలను దయచేసి యరుణాచలరమణ
నా మాల దాల్చి బ్రో వరుణాచలా అ.

మంగళ మరుణాచలమునకు
మంగళము భక్త శ్రేణికి -
మంగళ మక్షరమణమాలకును
జయ మంగళము

ఓం నమో భగవతే శ్రీ రమణాయ

# శరణాగతి, ఆత్మవిచారణ ఒకటే

ఆంగ్లమూలం - కె. స్వామినాథన్

అనువాదం : పింగళి సూర్యసుందరం

ఆత్మసాక్షాత్కారానికి అనువైన మార్గాలు రెండే రెండున్నాయని శ్రీరమణులు తరచూ అంటూండేవారు - ఒకటి ఆత్మవిచారం చేయటం, రెండు శరణాగతి నొందటం. అట్లాగే జ్ఞానమూ, భక్తీ అంతిమంగా ఒకటేనని కూడా అంటూండేవారు.

ఈ సూక్తులను సామాన్యంగా ఇట్లా అర్థంచేసుకొంటాం : పై రెండు మార్గాలలో దేనిని ఎంచుకున్నా చివరికి చేరే గమ్యం, కలిగే అనుభూతీ ఒకటేనని. అంతేకాదు, చిట్టచివరి దశలో, అంటే సాక్షాత్కారదశలో, తప్ప ఈ రెండు మార్గాలూ కలియవని కూడా అనుకుంటాం.

కాని శ్రీరమణుల బోధనలని సరిగ్గా అవగాహన చేసుకుంటే తేలేది యిది :

సాక్షాత్కారానికి ముందే రెండు మార్గాలూ ఏకమవుతాయి, చిట్టచివరి దశలో ఈ రెండు పద్ధతులకీ భేదమేమీ లేదు. ఈ మాటలు విడ్డూరంగానే తోస్తాయి. శ్రీరమణులు శరణాగతి గురించి చెప్పిన బోధనలు సరిగ్గా అర్థంకాకపోవటమే దీనికి కారణం : అంటే శ్రీరమణులు శరణాగతి తత్త్వమూ, అర్థమూ, అభ్యాసమూ గురించి ఏమి చెప్పారో సరిగ్గా అవగాహన కాకపోవటం.

ఇటువంటి అపోహలు పోవాలంటే శరణాగతి గురించి శ్రీ రమణులు చెప్పినదేమిటో గ్రహించాలి. దాని వల్ల ఆ అపోహలు నిర్హేతుకమని తెలుతుంది, అంతేకాక, వారి బోధనలోని గాంభీర్యం కూడా తెలుస్తుంది. దీనికి ముందు, శ్రీరమణ సద్గురువుకూ వారి భక్తులమని చెప్పుకునే వారికీ గల సంబంధమేమిటో తెలుసుకోవాలి.

మన దేశంలో అనాదిగా గురు సంప్రదాయముంది. కొందరి మహనీయులని తమ గురువులని ప్రజలు చెప్పుకుంటారు. అంతటితో ఆగక,

తమ గురువుకి అర్పితమైపోయామని కూడా వెల్లడించుకుంటారు. నిజానికి ఇటువంటి వెల్లడింపు వాళ్ళ సంకల్పాన్నే సూచిస్తుంది, మహాఅయితే ఈ కొత్తస్వామికి పాక్షికంగా శరణాగతి చెందటమే అవుతుంది. అదికూడా ఏ లౌకిక ప్రయోజనాన్నో, ఆధ్యాత్మికలబ్ధినో సంపాదించుకుందామనే :

మతపరంగా ఈ విధంగా లంచమివ్వటాన్ని శ్రీ రమణులు వ్యతిరేకించేవారు. "ఆయనను శరణుజొచ్చి, ఆయన కనబడినా, కనబడకపోయినా ఆయన యిచ్ఛకి బద్ధుడవైయుండు. ఆయన దేనిని అనుగ్రహిస్తే దానిని స్వీకరించటానికి వేచియుండు. నీ యిష్టప్రకారం ఆయన చెయ్యాలనుకోవటం శరణాగతి కానేకాదు, ఆయనని ఆజ్ఞాపించి నట్టవుతుంది. ఒక వంక ఆయన నీ ఆజ్ఞను పాటించాలంటూ వేరొక వంక నేనాయనకు అర్పితుడనయ్యాను అనుకోవటం కుదరదు. ఏది నీకు మంచిదో, దానిని ఎప్పుడు, ఏ విధంగా నెరవేర్చాలో ఆయనకి తెలుసు. అన్నింటినీ ఆయనకే విడిచిపెట్టు. భారమంతా ఆయనదే. నీకేచింతలూ లేవు. నీ

బాధలన్నీ ఆయనవే. అదే శరణాగతి అంటే, అదే భక్తి అంటే అని శ్రీరమణులు అన్నారు.

ఈ ఉద్ఘాటన ఎంతో స్పష్టం. గురువుకి గాని, భగవంతునికి గాని శరణుజొచ్చానని ఒక వంక చెప్పుకొంటూ, ఆయన తన కోర్కెలనీ, సమస్యలనీ తీర్చాలని ఎదురుచూడవచ్చు అనే అభిప్రాయాన్ని పూర్తిగా ఖండిస్తుంది. ఈ భావాన్ని ఎన్నిసార్లు శ్రీరమణులు పునరుద్ఘాటించినా, తమ వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి శ్రీరమణుల వద్దకి వెళ్ళి శరణుజొచ్చామని చెప్పుకొనే వారు వెళ్తూనే ఉండేవారు. శరణాగతి గురించి శ్రీరమణుల బోధనలో కోర్కెలకి గాని, ప్రతిఫలాలకి గాని, అద్భుతకార్యాలకి గాని తావులేదు.

శ్రీరమణులు ఏమన్నారో చూడండి "నీవు నిజంగానే శరణు జొచ్చావంటే భగవదేచ్ఛకి బద్ధుడవై యుండటానికి సంసిద్ధుడవై యుండాలి. నీ కిష్టంలేని పరిణామమేమయినా జరిగితే దాని గురించి చింతించకూడదు".

శ్రీ రమణుల దృష్టిలో సంపూర్ణ శరణాగతి అంటే యిది : గురువుని గాని, భగవంతుని గాని ఇట్లా ప్రార్థించాలి "ప్రభూ, ఇది నీ సమస్య, నాది కాదు, దీనిని ఏ విధంగా పరిష్కరిస్తే మంచిదోనని తోస్తే అట్లా పరిష్కరించు" ఇటువంటి దృక్పథాన్నే శ్రీరమణులు ఆమోదిస్తారు.

ఈ దృక్పథం కూడా పాక్షికశరణాగతి వలెనే కనబడుతుంది, కాని "నిజమైన శరణాగతి" అని శ్రీరమణులు నిర్వచించిన దానికి కొంత దగ్గరగా ఉంటుంది. ఇటువంటి శరణాగతిలో మనకి కావలసిన పరిష్కారమంటూ ఏమీ లేదు, ఏమి జరిగినా దానిని స్వీకరించటానికి సంసిద్ధతే కనబడుతుంది.

తమ సమస్యలకు పరిష్కారాన్ని ఎదురుచూసే భక్తులు నిజమైన శరణాగతిని అభ్యాసం చేయటం లేదని శ్రీ రమణులు ఎన్నిసార్లు చెప్పినా, తమ సమస్యలని తాము పరిష్కరించుకోలేని సమయంలో

భగవంతునికి గాని, గురువుకి గాని విన్నవించుకోవటం కూడా సబబేనని వారు అంగీకరించారు.

"లౌకికమైన వ్యథలతో బాధపడేవాడు భగవంతుని ప్రార్థించటం సరియైనదేనా" అని ఒక భక్తుడు అడిగితే "నిస్సందేహంగా" అని ముక్తసరిగా శ్రీరమణులు చెప్పారు. వారు ఇట్లా అన్నంతమాత్రాన వారు ప్రవచించిన బేషరతు శరణాగతి సిద్ధాంతానికి ఇది వ్యతిరేకం కాదనీ, ఆ సిద్ధాంతానికి కొంత పొడిగింపు మాత్రమేనని గ్రహించాలి. సంపూర్ణశరణాగతికి ఇంకా సిద్ధం కాని వారికి ఇట్లా తమ సమస్యలని ఒక ఉన్నతమైనశక్తికి సమర్పించుకోవటం అంతిమస్థితికి ఒక మెట్టు దిగువైనదే. సంపూర్ణమైన శరణాగతి అవసరమని శ్రీరమణులు చెప్పిన దానిని ఇదేమీ పలుచన చేయదు. సంపూర్ణశరణాగతి కాకపోతే ఫలవంతం కాదు నిజమే కాని కొందరి భక్తులకి ఆ మహత్తరదశ అసాధ్యమైనందున ఇటువంటి అంతర్దశ అవసరం కావచ్చు.

మన సమస్యలను ఆయన పరిష్కారం చేయాలని మనమెదురు చూడకుండా ఉండగలిగితే, అప్పుడు మనం ఆయనను శరణు జొచ్చామని చెప్పుకోవచ్చు. అంటే ఆ మేరకు మనమాయన బోధనని అర్థంచేసుకున్నట్టే. కాని దీనిని అమలుపరచటంలో ఒక చిక్కుంది. "ఆయనకి అర్పించుకోవాలని అనేది కూడా ఒక కోరికే. ఏవిధమైన కోరికా లేకపోవటమే సంపూర్ణశరణాగతి అని కదా శ్రీ రమణులు చెప్పినది. ఈ చిక్కుని పరిష్కరించటం అసాధ్యం. ఆ మాటకి వస్తే, ఏ రకమైన సాధనలోనైనా ఇటువంటి చిక్కులు తప్పవు.

దీనికి మూలకారణమేమిటి? ఆత్మసాక్షాత్కారం పొందాలనుకునే ఒక వ్యక్తిగత అహముండుటం ఆ "అహం"తనని తాను తుడిచి పెట్టేందుకు చేసే ప్రయత్నం వల్ల ఆ 'అహం' బలపడుతూనే ఉంటుంది. ఆత్మసాక్షాత్కారానికై ఆధ్యాత్మిక సాధన చేయాలనే భావమున్నంత కాలమూ ఈ చిక్కు పరిష్కారం కాదు. ఎందువల్ల? వ్యక్తిగత అహానికి ఉనికి ఉన్నదని

భావించటం వల్ల, అది కేవలం మిధ్యేనని గ్రహించకపోవటం వల్ల.

శరణాగతి మార్గంలో మొట్టమొదట చేయల్సింది ఎవరి పాదాల మీదో పడి "నేను శరణు జొచ్చాను" అనటం కాదు. 'శరణు పొందటానికి ఒక వ్యక్తి అంటూ ఎవ్వరూ లేరు' అనే ఎఱుకను పెంపొందించుకోవటం. అంటే, వ్యక్తిగత అహానికి ఉనికి లేదని గుర్తించుకోవాలి.

"ఎవరు, ఏమిటి, ఎవరికి అర్పించాలి" అని శ్రీ రమణులు పదే పదే అంటూండేవారు, ఈ మాటల అర్ధమిది : "వ్యక్తి" అంటూ ఎవ్వరూ లేరన్న గ్రహింపు లేకపోతే, ఏ ఆధ్మాత్మిక అభ్యాసమైనా వృధాయేనని, ఈ అవగాహన లేకుండా చేసే ధ్యానమూ, ఆత్మవిచారమూ, శరణాగతీ అన్నీ ఆత్మవంచన క్రిందే లెక్కే!

ఒక భక్తుడు శ్రీ రమణులతో ఇట్లా అన్నాడు "ఒక భక్తుడు రోజుకి ఎనిమిది గంటలలో, పది గంటలో ధ్యానం చేస్తాడట, అందువల్ల అతను బాగా ఆధ్యాత్మికంగా పురోగమించి యుంటాడు కదా". దానికి శ్రీ రమణుల సమాధానమిది : "ఓ! అట్లాగా. అతను ధ్యానిస్తాడు,

ఆహారం తింటాడు, నిద్రపోతాడు. అయితే, ఈ పనులన్నీ చేసేదెవరు? రోజుకు పది గంటలు 'నేను' ధ్యానిస్తున్నా నన్న భావం బలపడుతూంటే దాని ప్రయోజనమేమిటి?"

"నీవు సాక్షాత్కారం పొందేయున్నావు" అనేది శ్రీరమణుల బోధనలలో ఒక ముఖ్యమైన అంశం. అభ్యాసం దగ్గరకి వచ్చేప్పటికి ఈ ముఖ్యమైన మాటలని మరచిపోతాం.

"అభ్యాసం లక్ష్యం అజ్ఞానాన్ని తొలగించటం, సాక్షాత్కారాన్ని కలిగించటం కాదు" అని శ్రీరమణులు అన్నారు.

అన్నిటికీ మూలమైన అజ్ఞానమిది : "ఒక వ్యక్తి అంటూ ఎవడో ఉన్నాడనీ, ఆ వ్యక్తి సాధన చేస్తాడనీ, ఆ సాధన వల్ల ఆ వ్యక్తి మాయమైనా పోతాడు లేదా ఏదో పరమోన్నతమైన శక్తిలోనైనా కలిసిపోతాడు" - అనే భావం.

వేధావరంగా ఈ అపోహను తొలగించుకోకపోతే శరణాగతికి గాని ఆత్మవిచారానికి

గానీ చేసే ఏ ప్రయత్నమైన వృథా కాలయాపనే.

శ్రీ రమణుల బోధనలని సరిగ్గా అనుసరించాలంటే ఈ అవగాహన ఎంతో అవసరం.

మళ్ళీ శరణాగతి అమలు గురించి చెప్పకుందాం. ఒక వ్యక్తిగత అహమంటూ ఏదీ లేదని గుర్తించుకోవటమవసరం అన్నాం కదా, అటువంటప్పుడు ఎట్లా శరణుపొందటం? ఈ కోరికకి వెనుకనున్న భావం, ఒక మిథ్యా వ్యక్తి ఒకడున్నాడని కదా! ఆ మిథ్యావ్యక్తే శరణాగతి పొందాలనుకుంటున్నాడు. ఈ సమస్యకీ, ఇంకా శ్రీరమణుల బోధనల ఆచారణలో ఎదురయ్యే సమస్యలకీ ఒకే ఒక సమాధానముంది : అది మేథని (మనస్సుని) ప్రక్కకు తోసి, సద్వస్తువు మీద దృష్టి పెట్టటం. నిజమైన శరణాగతి మనస్సుని తప్పించుకోకపోతే సాధ్యం కాదు. మనస్సంటే ఏమిటి? మన భావాలూ, కోరికలూ గల బాండారం. శ్రీరమణులు చెప్పినట్టు ఏ మనోవ్యాపకం వల్లా మనస్సుని నాశనం చేయుటమసాధ్యం. శ్రీ రమణులు

చెప్పే పరిష్కారమిది. మనస్సుని మాయమై పోయే స్థితిలోకి దింపెయ్యాలి. మనస్సు మాయమైతే మిగిలేదల్లా సద్వస్తువే, అది ఎప్పుడూ ఉండనే ఉంది.

ఒక ప్రశ్నకి సమాధానమిస్తూ శ్రీ రమణులిట్లా అన్నారు "శరణుజొచ్చితే చాలు. నీ ఉనికికి కారణభూతమైన మూలాన్ని శరణు పొందాలి. మన మూలం మనలోనే ఉంది. దానికే నిన్ను అర్పించుకో. అంటే, ఆ మూలాన్ని అన్వేషించి అందులో కలిసిపోవటమన్నమాట".

ఇది ఎంతో గంభీరమైన భాషణ - ఒక్క దెబ్బతో శరణాగతి అంటే ఉన్న అపోహాలన్నిటినీ తుడిచిపెట్టేస్తుంది. అంతేకాదు, ఆత్మాన్వేషణకై శరణాగతిని అవలంభించినా, ఆత్మవిచారాన్ని అనుసరించినా మార్గం ఒకటేనని తెలియజేస్తుంది.

ఈ ప్రవచనాన్ని ఇంకొంచెం నిశితంగా పరిశీలిస్తే శరణాగతి గురించి శ్రీ రమణులకు గల దృక్పథంలోని మూడు ముఖ్యాంశాలు తెలుస్తాయి- మొదటిది - మనకి బాహ్యంగా మనం శరణు

చెందవలసిన దైవంగాని, వ్యక్తిగాని ఎవ్వరూ లేరు,రెండవది మన ఉనికి మూలం మనలోనే ఉంది. మూడవది - మన మూలంలోకి వెళ్ళిపోయి అక్కడ స్థిరంగా నిలకడగా ఉండిపోవాలి.

దీనినే కార్యరూపంలో పెట్టాలంటే రెండే ముక్కలలో చెప్పవచ్చు "ఉండు, నిశ్చలంగా ఉండు".

"నీ కర్తవ్యం, ఉండటమే - 'ఇది' గానో 'అది' గానో ఉండటం కాదు. "నేను అదే నేను" అన్న మాటలు సత్యాన్నంతా చెప్తాయి. 'నిశ్చలంగా ఉండు' ఇదే ఆచరణీయం" అని కదా శ్రీరమణులు చెప్పారు!

ఈ నిశ్చలత్వం, సద్వస్తువు (ఉనికి) కలిసే ఉంటాయి. మన ఆలోచనా స్రవంతి పట్ల ఆసక్తి ఎండిపోతే, ఈ రెండూ కలిసి దేదీప్యమానంగా విశదమవుతాయి. మనలోని సద్వస్తువు ఉనికి గుర్తించి దానికి అర్పితమవటమే శరణాగతి. శ్రీ రమణుల దృష్టిలో అంటే అభ్యాసంలో శరణాగతి అంటే ఏ తప్పుడు అభిప్రాయాలూ లేకుండా ఉండటమన్న మాట.

తప్పుడు అభిప్రాయాలే మనల్ని మన సహజస్థితి నుండి దూరం చేస్తాయి, ఆ స్థితిని ఎరుగకుండా చేస్తాయి. శరణాగతి అంతిమదశలో మనస్సూ అది కల్పించే తప్పుడు అభిప్రాయాలూ వైదొలుగుతాయి, ఆ విధంగా అజ్ఞానం నుంచి విమోచనం పొందుతాం. మనస్సు తప్పుడు అభిప్రాయాలలో, శరణాగతి చెందవలసిన వ్యక్తి అంటూ ఎవరో ఉన్నారనేది కూడా ఒకటి. ఇదే శరణాగతి అభ్యాసమంటే.

ఈ అభ్యాసాన్ని ఆరంభించిన మొదట్లో అంటే సద్వస్తువుపై దృష్టి కేంద్రీకరించటం ప్రారంభించినప్పుడు ఆలోచనలు ఎక్కువ అవుతున్నట్లనిపిస్తుంది కాని వాటిని పట్టించుకోకుండా సద్వస్తువు (ఉనికి) పైనే లగ్నం అయితే ఆలోచనల జోరు తగ్గుతుంది. ఆలోచనల నడుమ విరామమెక్కువవుతూంటుంది. ఆ విరామమెక్కువయినకొద్దీ ఉనికి యొక్క ఎఱుక అధికమవుతుంది. ఒక్కొక్కసారి ఈ ప్రశాంతత ఎంతగానో విస్తరిస్తుంది. అప్పుడు సద్వస్తువు యొక్క ఎఱుకను నిలుపుకోవటానికి ఏ కృషీ చేయనక్కర్లేదు.

ఆ ఎఱుక మీది అవధానం సద్వస్తువులోనే కలిసి పోతుంది. అప్పుడప్పుడు వచ్చే ఆలోచనలను పట్టించుకోము.

శరణాగతిలో ఈ దశని చేరితే అన్ని అపోహలూ మాయమవుతాయి. ఈ అజ్ఞానపు అపోహలే, మిథ్యా 'అహం' ఈ దశలో అజ్ఞానపు అపోహలు తాత్కాలికంగా నిలిచాయే గాని శాశ్వతంగా సమసిపోనందున ఇది సాక్షాత్కారదశ కానేరదు.

ఈ అజ్ఞానాన్ని సంపూర్ణంగా, శాశ్వతంగా అంతం చేయటం ఆత్మపని, మానవ ప్రయత్నం కొంత వరకే, అంతిమ దశ ఆత్మచేతుల్లో ఉందని శ్రీ రమణులనేవారు, శరణాగతి మార్గంలో ప్రప్రథమ ప్రయత్నం ఆలోచనల నుండి సద్వస్తువు వైపు దృష్టిని మరల్చటమే. క్రమేపీ మనస్సు బలహీనమై,తన మూలస్థానమైన సద్వస్తువును వెలికి చూపుతుంది. ఆ తరువాత ఏదో అగోచరంగా ఆత్మ ఆ మిగిలిని అజ్ఞానాన్నికూడా మాయం చేస్తుంది. సాక్షాత్కారం సిద్ధిస్తుంది. దీనినే శ్రీరమణులు, "నిశ్చలంగా ఉండు

ఆ పై వ్యవహారమంతా భగవాన్ చూచుకుంటారు"
అని క్లుప్తంగా చెప్పారు.

శరణాగతి అంటే మన దృక్పథంలో మార్పు రావటమన్నమాట. అజ్ఞానంలో చిక్కుకోవటమే సత్యాన్ని తెలియకుండా చేస్తోందని గ్రహించాలి. మనస్సూ దాని ఆలోచనలూ, తోలికలూ అన్నీ కలిస్తేనే అజ్ఞానమన్నమాట.

మనం దేనిని అర్థంచేసుకున్నా, నమ్మినా, ఏమీ ప్రయోజనం లేదు. ఏ సిద్ధాంతమూ, ఏ భావమూ, మానసిక వ్యాపకమూ సాక్షాత్కారం దగ్గరకి చేర్చదు. కృషీ, ఏదో సిద్ధిస్తుందన్న నమ్మకమూ వృధా, మిధ్యను. దృక్పథంలో ఈ మార్పే శరణాగతి అంతిమ దశ, అంటే శరణుజొచ్చే వ్యక్తి అంటూ ఎవరో ఉన్నారన్న భావాన్ని విడనాడటం.

మన పాశమంతా తప్పుడు భావాలకే ఈ భావాలని పట్టించుకోకుండా ఉండటం వల్ల ఈ అనురక్తిని వదలించుకోగలం.

శ్రీ రమణులు శరణాగతి గురించి

ఉద్బోధించినది యిది. ఇంత కంటే తక్కువ స్థాయి వ్యాఖ్యానాలని పట్టుకుంటూండడం వల్ల సాధకుడు అజ్ఞానపు వలలో చిక్కుకు పోయి ఎంతసేపూ ఆ వలలోంచి బయటపడటానికే కృషి చేస్తూ కాలయాపన చేస్తాడు.

ఆ స్థాయిని అందుకోలేని వారు శరణాగతిలో దిగువ స్థాయికి చెందిన భక్తి, ఆరాదన చేసుకోవచ్చని శ్రీ రమణులు అంగీకరించారు కొన్ని సందర్భాలలో. కాని ఆయన బోధనని అవగాహన చేసుకొని అధ్యయనించ గలిగిన వారు మాత్రం సంపూర్ణ శరణాగతి చెందాలనే వారు. సంపూర్ణ శరణాగతి అంటే సద్వస్తువులో లీనమవటం అజ్ఞానమునుండి విముక్తి నొందటమూను.

ఇప్పుడు ఆత్మా విచార అభ్యాసానికీ, శరణాగతి అభ్యాసానికీ పోలికలు చూద్దాం. ఆత్మావిచారం గురించి శ్రీ రమణుల ఉపదేశం. స్పష్టమైనది, సూటియైనది, నిరాడంబరమైనదీను. కాని ఈ ఉపదేశం కూడా అపార్థాలపాలైంది. ఈ తప్పుడు

అవగాహనని తప్పించుకోవాలంటే శ్రీ రమణుల బోధనలలోని ప్రధానాంశాలని గుర్తుంచుకోవాలి. మొదటిది, మనమంతా సాక్షాత్కారం పొందేయున్నాం, సాధన ప్రయోజనమల్లా మనం, సాక్షత్కారం పొందలేదన్న అపోహని తొలగించటమే. రెండవది - వ్యక్తిగత అహమంటూ ఏమీ లేదు కాబట్టి దానిని రూపు మాపటమంటూ కూడా ఏమీ లేదు. మూడవది - మేధా పరమైన ఏ వ్యాపకమైనా నిష్ప్రయోజనమే ఎందుకంటే మనస్సు ఏం చేసినా తన అజ్ఞానపు పరిధిని విస్తరింప జేస్తుంది. ఈ మూడింటినీ నిరంతరం గుర్తుంచుకోవాలి.

దేహంలో ఒక కేంద్రంపై ఏకాగ్రత కలిగి యుండటం మేధాపరమైన వ్యాపకం. దానివల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. ఆత్మవిచారమంటే ఒక మంత్రమనో, మనస్సుని విశ్లేషించుకోవటమో అనుకున్నా నిష్ప్రయోజనమే, ఆ రెండూ కూడా మానసిక వ్యాపకాలే. ఇంకా గమనిస్తే వ్యక్తిగత ఆత్మ అంటూ ఏదీ లేదనిఎఱుక కలిగియుంటే, ఒక 'నేను' మరొక 'నేను' కోసం అన్వేషించటమే ఆత్మవిచారమనే

అపోహని కూడా తప్పించుకోవచ్చు. ఈ రకమైన చిక్కుల్లోంచి బయటపడాలి.

అసలు ఆచరణ గురించి శ్రీ రమణులు ఏం చెప్పారు? "ఆత్మ విచారం యొక్క ప్రయోజనమల్లా మనస్సంతా తన మూలస్థానం పై దృష్టి నిలపటమే". దీనిని గుర్తుంచుకోవాలి.

ఇట్లా దృష్టిని నిలుపుకోవటం, శరణాగతి అభ్యాసంలో చెప్పుకున్న దానికేమీ భిన్నం కాదు. శ్రీరమణుల ప్రకారం మనస్సు కేవలం అజ్ఞానపు భావాల సమూహం. ఆ మనస్సు పరిధిని దాటి, ఆ మనస్సుకే మూలస్థానమైన సద్వస్తువుపై దృష్టి నిలపకపోతే, ఆ అజ్ఞానపు భావాల నుంచి తప్పించుకోలేం. ఆత్మ విచారం వల్ల 'నేను' పోతుందని శ్రీరమణులు ఎప్పుడూ చెప్పలేదు. ఆయన చెప్పినదల్లా యిదే : మనస్సుకి లేక అహానికి మూలాన్ని అన్వేషిస్తే రెండూ మాయమవుతాయి. అసలు ఆ రెంటికీ అస్తిత్వమే లేదు. మనస్సుని దాటటమనేది అటు ఆత్మ విచారానికీ ఇటు శరణాగతికీ కీలకం. శ్రీ రమణులు ఒకచోట ఇట్లా సెలవిచ్చారు :

"అసలు విషయమేమంటే మనస్సు కేవలం భావాల సమూహం. దాన్ని రూపుమాపేయాలని భావించటం వల్ల గాని, ఆ కోర్కె వల్ల గాని మనస్సు ఎట్లా మాయమవుతుంది? అసలు నీ భావాలు, కోర్కెలూ కూడా మనస్సులో భాగాలే. కొత్త కొత్త భావాలు ఉదయిస్తున్న కొద్దీ మనస్సు ఇంకా పుష్టివంతమవుతుంది, కాబట్టి మనస్సు సహాయంతోనే మనస్సుని అంతమొందించటానికి ప్రయత్నించటం శుద్ధ అవివేకం. అది జరగటానికి ఒకే ఒక మార్గముంది. అది ఆ మనస్సు మూలాన్ని కనుగొని దానిని అంటిపెట్టుకొని యుండటం.

ఆత్మవిచారానికి ఆది, అంతం, లక్ష్యం - మనస్సు మూలాన్ని కనుగొని దాన్ని విడువకుండా ఉండటమే. కొత్త ఆలోచనలు వస్తూంటే ఆ ఆలోచనలని విస్తరించనీయకూడదు. "ఎవరికీఆలోచనలు వస్తున్నాయని" ప్రశ్నించుకుంటే, "నాకు" అని సమాధానం వస్తుంది. అప్పుడు "నేనెవరిని? 'నేను' అని చెప్పుకొనేది ఏమిటి?" అని మళ్ళీ ప్రశ్న వస్తుంది.

ఈ అభ్యాసం చేస్తుంటే మన దృష్టి ఆలోచనల నుంచి మళ్ళుతుంది - అసలు ఆ ఆలోచనా, ఆ ఆలోచించేవాడు ఉద్భవించే సద్వస్తువు వైపు మళ్ళుతుంది. ఈ మార్పు తేలికే. 'నేనున్నాను" అనే భావం వస్తుంది. అందువల్ల "నేను" అనేది క్రమేపీ "నేనున్నాను"లో కలిసిపోతుంది. అప్పుడు ఆలోచించే వాడు గాని, "నేను" అనే ఆలోచన గాని ఉండవు. మిగిలేదల్లా సద్వస్తువే. ఈ దశలో "నేనున్నాను" అని అనుకునే వ్యక్తికి వేరే ఉనికి లేదు - సద్వస్తువుకి అభిన్నుడైపోతాడు.

ఉన్నదల్లా సద్వస్తువే, సద్వస్తువు ఎఱుకే. ఈ అభ్యాసం నిత్యం చేస్తూంటే వచ్చిన ప్రతి ఆలోచననీ మళ్లిస్తూండటమనవసరమై పోతుంది. ఒక ఆలోచన వస్తే దృష్టి సద్వస్తువు వైపు మళ్ళుతుంది దీనికై వేరే ప్రయత్నమవసరం లేదు. ఆ సద్వస్తువు నుండే కదా ఆ ఆలోచనలూ, ఆలోచించేవాడూ ఉదయించేది.

'నేనెవరిని' ఇత్యాది వన్నీ ప్రాధమిక సాధనలే. అసలు ఆత్మవిచారమనేది మనస్సు అణిగిపోయిన

తరువాత ప్రారంభిస్తుంది. దీనినే సంగ్రహంగా శ్రీ రమణులు ఇట్లు వర్ణించారు. "ఏదైనా ఒక భావముదయించినప్పుడు ఆత్మ వైపు దృష్టిని మళ్ళించటమే అభ్యాసమంటే, అది ఏకాగ్రత కలిగియుండటం కాని, మనస్సుని నాశనం చేయటం గాని కానే కాదు - అది ఆత్మలోకి వెళ్ళిపోవటం".

శ్రీ రమణుల పరిభాషలో 'ఆత్మ' 'సద్వస్తువు' ఇంచుమించు ఒకటే. ఇక్కడ అభ్యాసం గురించి వారు చెప్పినది సద్వస్తువులోకి వెళ్ళి పోవటం గురించే, అక్కడ ఉండిపోయి ఏ తలంపులూ ఉదయించకుండా నిశ్చలంగా ఉండటం గురించీను.

ఈ అభ్యాసాన్ని రెండు తలాల నుంచి చూడవచ్చు. శరణాగతిలో - ఉన్నతమైన తలంలో సద్వస్తువు ఎఱుక కలిగి ఉండటమంటే అన్ని తప్పుడు అభిప్రాయాలనూ ఆ సద్వస్తువుకే అర్పించటమన్నమాట. ఈ తప్పడు అభిప్రాయాలలో శరణాగతి చెందే వ్యక్తి ఒకడున్నాడనేది కూడా ఒకటి, దానిని కూడా అర్పించాలి. ఆత్మవిచార మార్గంలో ఉదయించిన అన్ని

భావాలనీ ("నేనున్నాను" అనే దానితో సహా) త్రోసి పుచ్చి మూలమైన సద్వస్తువులో మిళితం చెయ్యాలి.

మొదట్లో ఆత్మవిచారమూ, శరణాగతీ భిన్నమైన మార్గాలుగా కనిపించినా తదేకంగా అభ్యాసం చేస్తూంటే రెండూ ఒకటిగా కలిసిపోయి సద్వస్తువే మిగులుతుంది.

ఈ సద్వస్తువులో నిలిచే స్థితిని శ్రీరమణులు ఇట్లా వర్ణించారు. "సంపూర్ణమైన ఎఱుకా, పరిపూర్ణమైన నిశ్చలతా కలిసిపోయిన దశ అది. ఒక దాని వెంట ఒకటి వచ్చే ఆలోచనల నడుమ విరామం, అన్నీ ఆలోచనలూ వచ్చే మూలస్థానం. ఆ మూలానికి వెళ్ళు. గాఢ నిద్రలోని నిశ్చలతని చేరుకుంటావు. నీ అన్వేషణా బలంతో పూర్తిగా ఎఱుకలో ఉన్నప్పుడు కూడా ఆ దశని చేరుకుంటావు". ఇంత స్పష్టంగా వారు చెప్పిన దశే, రెండు మార్గాలూ చేరుకునే దశ. ఈ దశలో కూడా అజ్ఞానం నుంచి తుది విమోచనం అభించదు. ఈ విమోచనం ఆత్మ చేతుల్లో ఉంది. ఆ విమోచనం జరిగే వరకూ సాధకుడు వేచి ఉండాలి.

సద్వస్తువు ఎఱుకను ఏ ప్రయత్నమూ లేకుండా నిలవుకోగలిగితే (శరణాగతి ద్వారా గాని ఆత్మవిచారం ద్వారా గాని) అంతే చాలు. ఈ దశలో కూడా మనస్సు మళ్ళీ విజృంభించవచ్చు. కాబట్టి అది అంతిమదశకాదు. అయినా అదే ఈ రెండు మార్గాలకూ అంతిమ దశ. అది నిర్మలము, గంభీరము అజ్ఞానానికి గాని, పరమ సత్యానికి గాని చెందని దశ అది. కాని అనూహ్యంగా రెంటికీ లంకె అదే.

"ధ్యానించవద్దు ఊరికే ఉండు.

ఆలోచించవద్దు ఊరికే ఉండు" అన్నారు.

శ్రీ రమణులు ఆచరణకి సంబంధించిన వారి బోధనలన్నిటికీ సంక్షిప్త రూపమీ రెండు వాక్యాలూను.

ఏ ప్రయత్నమూలేని ఈ సద్వస్తువు ఎఱుక కలిగిన దశలోనే ఆత్మ సాక్షాత్కారం కూడ ఎఱుకలోకి వస్తుంది.

శ్రీ రమణార్పణమస్తు.

సదాశివ సమారంభం, శంకచార్య మధ్యమాం

అస్ మత్ ఆచార్య శ్రీరమణ నాన్న పర్యం

తావందేగురుపరం పరాం జిన్నూరు నివాసాయ

రమణ భాస్కర ప్రసారిణే రమణ భాస్కర

స్వరూపాయ, నాన్న రూపాయతేనమః పాపఘ్ని

తీరవాసాయ, పాపారణ్యదవానల. భక్తవత్సల

దేవేశనాన్నరూపాయతే నమః జిన్నూరు రమణా

శమ స్థాపనాయ ఆత్మతత్వస్వరూపిణే జీవన్ముక్తాయ

నాన్న రూపాయ తేనమః గృహస్తులను ద్ధరింపగవచ్చి

సచ్చిదానందాయ నాన్నరూపాయతే నమః

మంగళం రాజయోగీంద్రాయమంగళం జిన్నూరు


వాసినే మంగళం రాజేయమ్మ తనయా

శ్రీనాన్న రూపాయ మంగళం

---

శ్రీ రమణాశ్రమ అధికారుల సౌజన్యంతో.....

శ్రీ నాన్నగారి ఆశీర్వచనములతో......


"O ARUNACHALA YOU ROOT OUT THE EGO OF THOSE
WHO MEDITATE ON YOU IN THE HEART"
BHAGAVAN SRI RAMANA MAHARSHI